జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 1 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 8

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు పండుగ వీక్షణ



*టేకులపల్లి, నవంబర్ 30, ప్రజాజ్యోతి:*

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు పండగ వీక్షణ కాంగ్రెస్ పార్టీ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ముఖ్య అధితులుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ హాజరై రైతులు, మండలాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి రైతు పండుగ వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం

మిగతా 2 లో...



## ఈ ట్రాక్టర్లపై...
# కేసు నమోదు చేసేది ఎవరు..?

### పోలీస్, రెవిన్యూ మధ్య సమన్వయ లోపం

### యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

*ములకలపల్లి, నవంబర్ 30, (ప్రజాజ్యోతి):*

మండలంలో ఇసుక అక్రమ రవాణా రాత్రి పగలు తేడాలేకుండా విచ్చలవిడిగా సాగుతుంది. స్థానిక వాగులు ల నుంచి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల సహాయంతో రహస్య ప్రదేశాలలో రాసులుగా పోసి అక్కడ నుంచి పాల్వంచ, సత్తుపల్లి, ఖమ్మం వంటి నగరాలకు తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ఇందుకు నిదర్శనంగా శనివారం మండల కేంద్రంలోని పాములేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్ల ను స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ సీజ్ చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా ట్రాక్టర్లను స్థానిక తహశీల్దార్ కార్యాలయం కు తరలించి తహశీల్దార్ గుడ్ల పుల్లారావు ను పిలిచి ఫొటో దిగివెళ్లిపోయారు. మండల మేజిస్ట్రేట్ అయిన తహశీల్దార్ పరిమితులకు లోబడి ఆయా శాఖల నుంచి రాతపూర్వకంగా వచ్చిన కొన్ని కేసులను బైండవర్ చేయడంతోపాటు, ఫైన్ లు విధించి, నోటీసులు జారీ చేస్తారు. అంతేకాక ఇతర శాఖల అధికారులు సీజ్ చేసిన వాహనాలు ఇతర సామగ్రిని సైతం భద్రత కోసం ఆయా శాఖల అధికారులు రాత పూర్వకముగా సిఫార్సుతో పోలీస్ స్టేషన్ కు తరలిస్తారు. అలాంటిది పోలీసులు పట్టుకున్న ట్రాక్టర్లను తహశీల్దార్ కార్యాలయం ముందు ఉంచడం విస్మయానికి గురిచేస్తుంది. గతంలో పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు, లారీలను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేసేవారు. లేదా రాత పూర్వకంగా చర్యలకు తహశీల్దార్ కు, సిఫార్సు చేసేవారు. వాటికి జరిమానాలు విధించి, తహశీల్దార్ రిలీజ్ ఆర్డర్ ఇస్తే వాటిని పోలీసులు విడుదల చేసేవారు. కానీ ఈ మూడు ట్రాక్టర్ల విషయంలో మాత్రం అందుకు భిన్నం గా తహశీల్దార్ కార్యాలయానికి తరలించడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల సమన్వయ లోపంతో అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకునేది ఎవరనేది ప్రశ్నర్థంగా మారింది. అధికారుల సమన్వయ లోపంతో ఇసుక అక్రమార్కులపై చర్యలు ఉంటాయా...? లేదా అనే ప్రశ్నలు సైతం వినిపిస్తున్నాయి. పోలీసులు మాత్రం ఈ మూడు ట్రాక్టర్లను తహశీల్దార్ కు అప్పగించినట్లు తెలిపారు. ఈ విషయమై స్థానిక తహశీల్దార్ గుడ్ల పుల్లారావు ను వివరణ కోరగా పోలీస్ శాఖ వారు ఎలాంటి ఇసుక ట్రాక్టర్లను తమకు అప్పగించలేదని తెలిపారు.



## సింగరేణి సమస్త సమాచారం
# మీ చేతుల్లోనే !

### సింగరేణి సోషల్ మీడియా మాధ్యమాల క్యూ –ఆర్ కోడ్ లను విడుదల చేసిన సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్

*కొత్తగూడెం / నవంబర్ 30 (ప్రజాజ్యోతి ):*

సింగరేణికి సంబంధించిన ప్రగతి, సంక్షేమం తదితర సమాచారం ఎప్పటికప్పుడు కార్మికులకు, ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు సింగరేణి ప్రజా సంబంధాల శాఖ వినియోగిస్తున్న అన్ని సోషల్ మీడియా మాధ్యమాల క్యూఆర్ కోడులను సింగరేణి ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ శనివారం సింగరేణి భవన్ లో ఆవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడం ద్వారా సింగరేణి ప్రజా సంబంధాల విభాగం నిర్వహిస్తున్న సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్)

## మున్సిపాలిటీ కొనసాగింపు పై అఖిలపక్ష సమావేశం

### – అఖిలపక్ష నేతలతో భేటీ అయిన ఎమ్మెల్యే పాయం



*మణుగూరు, నవంబర్ 30, (ప్రజాజ్యోతి ):*

గత కొన్నేళ్లుగా మున్సిపాలిటీగా ఉన్న మణుగూరు పట్టణంలో ఎన్నికలు జరగక ఇటు పాలక వర్గం లేక అటు నిధులు రాక అభివృద్ధికి నోచుకోక అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన బంగలోస్ ఏరియా ఇల్లెందు అతిథి గృహంలో శనివారం అన్ని పార్టీల

మిగతా 2 లో...



# నో టెన్షన్...

### పోగొట్టుకున్న ఫోన్లు రికవరీ చేస్తున్న పోలీసులు

*భద్రాచలం / నవంబర్ 30 (ప్రజాజ్యోతి ):*

వేలకు వేల రూపాయలు ఖర్చు పెట్టి ఇష్టంతో కొనుక్కున్న మొబైల్ ఫోన్ ఎవరన్నా దొంగిలించినా లేక ఎక్క డన్నా పడిపోయినా ఆ బాధ చెప్పలేనిది. ప్రస్తుతం మొబైల్ ఫోన్లో ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం మొత్తం భద్రపరుస్తున్నారు. మొబైల్ పోయిందంటే వాళ్ల పరిస్థితి దిక్కుతోచని విధంగా మారుతుంది. ఎవరైనా తమ చరవాణిని పోగొట్టుకున్నా, చోరీ అయినా ఇంతకు ముందు దానిపై ఆశలు వదులుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం తమ ఫోన్ పోగొట్టుకున్నా, చోరీ అయినా మీ సేవ కేంద్రం ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేస్తే సరిపోతుంది. పోలీసులు ఫోన్ ను రికవరీ చేసి బాధితులకు అంద జేస్తున్నారు.

**రికవరీ ఇలా చేయవచ్చు...**

ఫోన్ పోతే పోలీసులకు పూర్తి వివరాలతో ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఫోన్ కు సంబంధించిన ఈఎంఐ నంబరు, కంపెనీ పేరు, మోడల్, ఫోన్ కొనుగోలు చేసిన బిల్లు తదితర వివరాలు అందించాలి. వారు కేసు నమోదు చేస్తారు. అనంతరం www.ceir.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ / స్టోలెన్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేసి వివరాలను నమోదు చేస్తారు. వివరాలను అందులో ఎంటర్ చేశాక ఓటీపీ కోసం మరో నెంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. తరువాత ఒక ఐడీ నంబరు వచ్చి మొబైల్ దానంతట అదే బ్లాక్ అవుతుంది. తరువాత మన మిచ్చిన ఫోన్ నంబరుకు మెసేజ్ వస్తుంది. దాని ఆధారంగా పోలీసులు ఈ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ ఎక్కడ ఉంది అనేది కనుక్కొని

మిగతా 2 లో...

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు పండుగ వీక్షణ..



(మొదటి పేజీ తరువాయి...)

ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందిందని అలాగే వరి పంటకు క్వింటాకు బోనస్ 500 రూపాయలు రైతుల అకౌంట్లో వేయడం జరిగిందని మంచి పరిపాలన సాగిస్తున్నందుకు రైతులు హర్షణ వ్యక్తం చేస్తున్నారని అలాగే పంచాయతీ ఎలక్షన్ లో కూడా అలుపెరగని విజయం వర్తిస్తుందని వారు అన్నారు. వ్యవసాయం అధికారులు ఎమ్మెల్యే కోరంకనకయ్య, జిల్లా కలెక్టర్ ను పూలగుచ్చం అందజేసి శాలవాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఎడిఎ లాల్ చంద్, ఎఓ అన్నపూర్ణ, ఎంపీడీఓ రవీందర్రావు, ఎంపీవో గణేష్గాంధీ, ఎపిఓ శ్రీనివాస్, పిఎసిఎస్ అధికారులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు భూక్య దేవానాయక్, ఇది గణేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కొనసాగింపు పై అఖిలపక్ష సమావేశం

(మొదటి పేజీ తరువాయి...)

నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్షం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పూర్తి స్థాయిలో మున్సిపాలిటీగా కొనసాగకపోడంతో పాటు పంచాయతీలుగా వర్గీకరణ లేకపోవడంతో అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. రోజువారీ కూలీలు 100 రోజుల పనికి నోచుకోక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు తీర్మాణాలకు అంగీకరించారు. అన్నారం, రాయిగూడెం, చినరావిగూడెం, కమలాపురం, శివలింగాపురం, బావనకుంట, విఠల్రావునగర్, కొత్తకొండాపురం వంటి గ్రామాలను మున్సిపాలిటీ నుంచి తొలిగించి గ్రామ పంచాయతీలుగా మార్చడం. మున్సిపాలిటీలో నమితిసింగారం పంచాయతిలోని కొంతభాగాన్ని విలీనం చేయడం, మున్సిపాలిటీని పూర్తిగా రద్దు చేయడం వంటి అంశాలపై అఖిలపక్ష పార్టీలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నుండి అయోధ్య, సరెడ్డి పుల్లారెడ్డి, సుధాకర్, టీడీపీ నుండి వాసిరెడ్డి చలపతిరావు, మల్లిడి లోకేష్, వట్టం నారాయణ దొర, బీజేపీ నుండి పున్నం బిక్షపతి, లింగంపల్లి రమేష్, సిపిఎం నుండి నెల్లూరు నాగేశ్వర్ రావు, ఉప్పుతల నరసింహారావు, సీపీఐ ఎంఎల్ నుండి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నుండి పీరినాకి నవీన్, కాట బోయిన నాగేశ్వర్రావు, శివ, సైదులు అన్ని పార్టీల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి సమస్త సమాచారం మీ చేతుల్లోనే!

(మొదటి పేజీ తరువాయి...)

లింక్ డ్ఇన్ లలో సింగరేణి సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బొగ్గు, విద్యుత్ ద్వారా సేవలందిస్తున్న సింగరేణి తన ఉద్యోగుల సంక్షేమం, కొత్త ఉద్యోగాల కల్పన, సామాజిక బాధ్యత కార్యక్రమాలు, నిరుద్యోగులకి ఉపాధి అవకాశ శిక్షణలు, పర్యావరణహిత చర్యలు వంటి అనేక కార్యక్రమాలు చేపడుతోందని ముఖ్యంగా రక్షణ, నాణ్యత పై ప్రత్యేక దృష్టిసారిస్తుందన్నారు. ఈ విషయాలను ప్రతీ ఒక్కరికి పారదర్శకంగా వివరించాలన్న ఉద్దేశంతో సింగరేణి సామాజిక మాధ్యమాలకు మరింత ప్రచారం, వినియోగం కల్పించడానికి క్యూఆర్ కోడ్ లు రూపొందించి విడుదల చేస్తున్నామన్నారు. వీటిని గనుల్లో, కార్యాలయాల్లో, వివిధ శాఖల్లో ఉంచుతామని కార్మికులు, స్థానికులు వీటిని స్కాన్ చేసి సింగరేణి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను అనుసరించాలని తద్వారా సింగరేణి గురించి తాజా సమాచారాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి అండ్ పి, పర్సనల్ జి.వేంకటేశ్వర రెడ్డి, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ జి.ఎం (సి.డి.ఎన్) ఎస్.డి.సుభానీ పాల్గొన్నారు.

# నో టెన్షన్...



(మొదటి పేజీ తరువాయి...)

బాధితులకు అందచేస్తున్నారు. పోలీసు శాఖ గతేడాది ఏప్రిల్ లో అందుబాటులోకి తీసుకొచ్చిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా ఫోన్ల రికవరీ సాధ్యమవుతుంది. పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం లో భక్తుల తాకిడి ఏక్కువగా ఉంటుంది. దింతో దొంగల బెడద కూడా ఎక్కువగా ఉంటుంది . భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ లో 348 పిర్యాదులు రాగా 90 ఫోన్స్ రికవరీ చేసారు.

**102 ఫోన్లు రికవరీ..**

భద్రాచలంలో ఫోన్లు పోగొట్టుకున్న వాళ్లు సుమారు 348 మంది సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుచేయగా వాటిలో 102 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు పోలీసులు అందజేశారు. మరో 155 ఫోన్లను గుర్తించారు. పోర్టల్ ద్వారా పిర్యాదుచేస్తే పోయిన మొబైల్ కనుగొనవచ్చనే అవగాహన గ్రామీణ ప్రజలకు లేకపోవడం ఇబ్బందిగా మారింది. దీంతో పాటు చాలామంది సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొన్న వాళ్లు అవి పోతే వివరాలు వాళ్ల దగ్గర లేకపోవడం తో ఫిర్యాదు చేయడం లేదు. పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తే ప్రజలు ధైర్యంగా ఫిర్యాదు చేయడానికి ముందుకువచ్చే అవకాశాలు ఉన్నాయి.

**ఫిర్యాదు చేసుకోవచ్చు: సంజీవ రావు, సీఐ భద్రాచలం**

మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు వ్యక్తిగతంగా వారే తమ వివరాలను మీసేవ ద్వారా లేక సీఈఐఆర్ ఫోర్టల్ లో నమోదు చేసుకోవచ్చు లేదా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చు. ముందుగా సిమ్ కార్డు బ్లాక్ చేసి మళ్లీ అదే నంబర్ పై కొత్త సిమ్ తీసుకోవాలి. ఫోన్ కు సంబంధించిన వివరాలను పోర్టల్ లో క్లుప్తంగా నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రజలం దరూ సీఈఐఆర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలి.

# గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

చర్ల, నవంబర్ 30 (ప్రజా జ్యోతి)

చర్ల మండల కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయంలో శనివారం నాడు ఎస్ అగ్రిటెక్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సుమారు 25 వేల రూపాయల పుస్తకాలను, విద్యార్థులు కూర్చోవడానికి కుర్చీలను అందించారు. గ్రంథాలయ కార్యాలయంలో గ్రంథాలయ నిర్వహకుడు చుక్కాభట్ల వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చీమల మర్రి మురళి, ప్రముఖ వ్యాపారి ఆర్కే సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ యజమాని దేవ భక్తుని రామకృష్ణ లు పాల్గొన్న ఈ




సమావేశంలో, వారు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తమ వంతు సహాయంగా ఏదైనా చేయాలని దృఢ సంకల్పంతో, ఎస్ అగ్రిటెక్ హైదరాబాద్ వారి ద్వారా సుమారు 25 వేల రూపాయల పుస్తకాలను వితరణగా గ్రంధాలయానికి అందించినందుకు ఎస్ అగ్రిటెక్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. అంతే కాక 93 - 94 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సైతం వారి వంతు సహాయంగా వైపై అందించి స్థానిక గ్రంథాలయం పట్ల వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సమావేశంలో ఎస్ అగ్రిటెక్ ఎండీలు పూసపాటి అశోక్, ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అంకాల శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళపై తెగి పడిన విద్యుత్తు తీగలు

### విద్యుత్తు షాక్ తో తీవ్ర గాయాలు

ములకలపల్లి, నవంబర్ 30, ప్రజాజ్యోతి:

విద్యుత్తు తీగలు తెగి మహిళ పై పడగా విద్యుత్తు ఘాతానికి గురైన మహిళను స్థానికులు చాకచక్యంగా కాపాడటంతో ప్రాణాపాయ స్థితి తప్పింది. వివరాల్లోకి వెళితే ములకలపల్లి మండల కేంద్రంలోని శివాలయం సమీపంలోని నరాటి వెంకటలక్ష్మి ఇంటి ముందు పనులు చేసుకుంటుండగా విద్యుత్తు తీగలు తెగి ఆమె మీద పడింది. అకస్మాత్తుగా విద్యుత్తు తీగ మీద పడటంతో విద్యుత్తు షాక్ కు గురైంది. పక్కనే ఉన్న స్థానిక యువకులు విద్యుత్తు తీగలతో చుట్టుకొని ఉన్న ఆ మహిళను తాళ్ల సహాయంతో చాకచక్యంగా పక్కకు లాగడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయ్యింది. గాయాల పాలైన వెంకటలక్ష్మి, ని కుటుంబ సభ్యులు మంగపేట పి హెచ్ సి కి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం పాల్వంచ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇదిలావుంటే విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని విద్యుత్తు వైర్లు క్రింద చెట్లు నరకక పోవడం వలన తీగలు తెగి నివాసగృహాల మీద పడుతున్నాయని ఈ ప్రమాదానికి విద్యుత్తు శాఖ అధికారులు బాధ్యత వహించి పరిహారం చెల్లించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





## టీఎస్ యుటిఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

టేకులపల్లి, నవంబర్ 30, ప్రజాజ్యోతి :

టేకులపల్లి మండల కేంద్రలో టీఎస్ యుటిఎఫ్ 11 వ మండల మహా సభలు అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం సభల్లో ఉపాధ్యాయులు పాల్గొని టిఎస్ యుటిఫ్ టేకులపల్లి నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాన్సింగ్, ప్రధాన కార్యదర్శి డి.హరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిషోర్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు వరలక్ష్మి, మాజీ మండల అధ్యక్షులు కె.వి, మాజీ ప్రధాన కార్యదర్శి నరసింహారావు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పట్ల రేవంత్ రెడ్డి వైఖరి మారాలి ..

### కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్.




**జూలూరుపాడు / నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

ప్రజా సమస్యల పట్ల రేవంత్ రెడ్డి వైఖరి మారాలని కేంద్ర కమిటీ సిపిఎం సభ్యులు వెంకట్ అన్నారు.శనివారం మండల పరిధిలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల 9వ మహాసభను ఆయన ప్రారంభించారు.తొలుత జెండా ఆవిష్కరణ చేసిన ఆయన సిపిఎం పార్టీలో పని చేసిన ఉద్యమకారులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభను ఉద్దేశించి వెంకట్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పలు విమర్శలు చేశారు. మోడీ ప్రభుత్వం ఆదానిని వెనకేసుకొస్తుందని , కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని, దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఆదానీ ప్రవర్తిస్తుంటే కనీసం మోడీ ఖండించడం లేదని ఆదానీ వెనుక మోడీ ఉన్నట్లు స్పష్టమవుతుందని అన్నారు. మోడీ ,ఆదానిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ కూడా వేయడం లేదని సిబిఐ ఎంక్వైరీ కి ఆదేశించడం లేదని అర్థమవుతుందని అన్నారు. భారతదేశ ప్రతిష్టను దిగదార్చిన ఆదానిని వెనుకేసుకు రావడం చాలా దురదృష్టకరమని అన్నారు. తెలంగాణకు ఫ్యాక్టరీలు ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం మాటలు నీటీ మూటలు అయినాయన్నారు. మోడీ తో సమావేశమైన తెలంగాణ బిజెపి నాయకులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తెలంగాణ రాష్ట్రం గురించి ఏమి చర్చించారని, రాష్ట్రానికి కనీసం స్టీల్ ఫ్యాక్టరీ కానీ జాతీయ ప్రాజెక్టును కానీ తెలంగాణ కోసం ప్రత్యేకంగా గ్రాంట్ గాని తీసుకురాలేకపోయారని అన్నారు. తెలంగాణలో 50 శాతం పైగా బీసీలు ఉన్నారని, కులగణన జరుగుతుంటే ఆ ప్రస్తావన మోడీ దగ్గర తీసుకురాలేదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా తెలంగాణలో మత విద్వేశాలను రెచ్చగొట్టటమే పనిగా పెట్టుకున్నారని ఆయన తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులను విమర్శించారు. లగచర్ల ఘటనపై రేవంత్ సర్కార్ వెనకడు వేయడం ప్రజాస్వామ్య విజయమని అన్నారు .ఏ ప్రభుత్వమైనా ప్రజల అభీష్టం మేరకు పనిచేయాలని అప్పుడే ప్రభుత్వాలు మనుగడ సాధిస్తాయని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వద్దనుకొని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని ఆ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే టిఆర్ఎస్ కు పట్టిన గతి కాంగ్రెస్ కు పడుతుందని అన్నారు. తెలంగాణలో వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి పేరుతో పరిశ్రమలు పెట్టి లూటీ చేయవద్దని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరాడేది ఎర్రజెండా పార్టీలు మాత్రమే అని అన్నారు. ఇక జూలూరుపాడులో కమ్యూనిస్టు పార్టీలు బలంగా ఉన్నాయని గిరిజనులు, గిరిజనేతరులు మధ్య ఐక్యత ఉండటం లెఫ్ట్ పార్టీల ఘనత అని అన్నారు. ఏజెన్సీ గిరిజన హక్కుల విషయంలో లెఫ్ట్ పార్టీలో నిరంతరం పోరాడుతాయని అన్నారు. చిన్న సన్నకారు రైతుల పక్షాన నిలబడేది ఎర్రజెండాలని అన్నారు. ఈ ప్రాంత సిపిఎం ఉద్యమకారులు గుగులోత్ ధర్మ, కోడెం సీతారాములు, యాసా కొండలరావు, కాసాని లక్ష్మి లాంటి వాళ్లకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మచ్చ వెంకటేశ్వర్లు, గురునాథం, ఊడల వెంకటేశ్వరరావు, మండల కమిటీ రమేష్, పద్మ ,శ్రీను, రాధాకృష్ణ, ఇస్రా నరేష్, మధు, చందర్రావు, పాల్గొన్నారు.

# మండలంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

### విద్యార్థి సంఘాలు (ఏఐఏస్ఏప్, ఎస్ఏప్ఐ )

**జూలూరుపాడు / నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా 30వ తేదీన జూలూరుపాడు మండలంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గూగులోతు వంశీ మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలు పోతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు. విద్యాశాఖకు మంత్రి లేకుండా ఎన్ని సంవత్సరాలు కాలం వెళ్ళద్దిస్తారని ప్రశ్నించారు. విద్యా కమీషనర్ ఊసే లేకుండా పోయిందని అన్నారు. గురుకులాలు సంక్షేమ హాస్టల్ జిల్లా పరిషత్ పాఠశాలలో తరచు ఫుడ్ పాయిజన్ కావడం కొన్ని సందర్భాల్లో పిల్లల ప్రాణాలు సైతం పోతున్నాయని, నాణ్యత లేని భోజనం పెడుతూ పిల్లల ప్రాణాలు తీస్తున్నారని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి



బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు తిరుమల పవన్, శ్రీకాంత్, చింటూ, వంశీ, పవన్, సురేష్, రవి, కిషోర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ప్రభుత్వ విద్యాసంస్థల బంద్

**టేకులపల్లి / నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలో ఫుడ్ పాయిజన్ ఘటనలకు రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ కు పిడిఎస్ యు –ఎస్ఎఫ్ఐ –ఏఐఎస్ఎఫ్ లు పిలుపు ఇచ్చారు. అందులో భాగంగా శనివారం టేకులపల్లి మండల కేంద్ర, పరిధిలో పీడిఎస్ యు అధ్వర్యంలో బంద్ విజయవంతం చేశారు. ఆ సంఘం జిల్లా నాయకులు బి.భరత్, బి. అరుణ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం రోజురోజుకు నీరు కారి పోతుంది. సమస్యలకు నిలయాలుగా ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పడ్డాయన్నారు. ప్రభుత్వ విద్యా రంగ సమస్యలను పట్టించుకునే వారే లేరు అని అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తామని చెప్పిన పాలకులు గురుకులాలలో విషాపు అహారం అందిస్తున్నారని వారు ఆరోపించారు . సమస్యలు బయటి సమాజానికి అందినప్పుడు జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి నచ్చచెప్తుతున్నారు తప్పా పూర్తిగా సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ




మంత్రి నేటికీ ఏర్పడలేదు. అంటే ప్రభుత్వ విద్య మీద పాలకులు ఏ పాటి దృష్టిసారిస్తున్నారో అర్థం చేసుకోవాలి. తక్షణమే ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలను పరిష్కరించాలి. గురుకులాలలో సమస్యలను పరిష్కరించి, పౌష్టికాహారం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్, సాయి, కె.సంతోష్, శేఖర్, బి.భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మేకల కవితకు నివాళులు అర్పించిన న్యూడెమోక్రసీ నేతలు




**టేకులపల్లి / నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

టేకులపల్లి మండలం పాతర్లగడ్డ గ్రామ నాయకులు కామ్రేడ్ మేకల భద్రయ్య సతీమణి మేకల కవిత ఐదు రోజుల కిందట అనారోగ్యంతో మరణించారు. శనివారం సిపిఐ ఎంఎల్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి, కవితకు నివాళులర్పించారు. అనంతరం మండల నాయకులు పెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అవునూరి మధు లు మాట్లాడుతూ కామ్రేడ్ మేకల భద్రయ్య కుటుంబం ఈ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించిన దాంట్లో ఆ కుటుంబం పాత్ర మరువలేని వారు అన్నారు. ఎన్ని పార్టీలు రంగులు జెండాలు మారిన ఆ కుటుంబం న్యూడెమోక్రసీ జెండా కిందనే కొనసాగింది అని అన్నారు .ఈ ప్రాంతంలో జరిగిన పార్టీ న్యాయ పోరాటాలకు నాయకత్వం వహించిన నాయకత్వానికి మీ కుటుంబం అండగా నిలబడిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వీర బ్రహ్మచారి, న్యూడెమోక్రసీ మండల నాయకులు సమ్మయ్య, వినోద్, రాజు, రమేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫాదర్ తుంపాటి ఆగస్టిన్ కు సన్మానం

### ఫాదర్ మీ సేవలు మరువలేనివి

### చర్చి నూతన ఫాదర్ తాళ్ళ సుధాకర్ నియామకం



**టేకులపల్లి /నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

మండలంలోని ఆర్.సి. ఎం చర్చి ఫాదర్ తుంపాటి అగస్టిన్ చర్చి భక్తులు, సులానగర్ గ్రామం పెద్దలు ఘనంగా శాలువాతో, పూలమాలలు వేసి వారిని సన్మానించారు. నూతనంగా చర్చి ఫాదర్ గా నియమితులైన తాళ్ళ సుధాకర్ ఫాదర్ ను పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఫాదర్ తుంపాటి ఆగస్టిన్ మండలంలోని పలు ప్రాంతాలలో 7సంవత్సరాల 6 నెలలు విలువైన సమయాన్ని భక్తుల కోసం, యేసు నామం కోసం, చర్చిల అభివృద్ధికి కృషి చేశారు. ఫాదర్ తుంపాటి ఆగస్టిన్ నేతృత్వంలో క్రైస్తవులు ప్రతి పండుగలు ఘనంగా నిర్వహించుకునేలా భక్తులకు అండదండగా ఉన్నారని వారు తెలిపారు. ఫాదర్ మీ సేవలు మరువలేనివి భక్తులు వారికి కృతజ్ఞతలు తెలిపిన తక్కువే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నుంచి ఫాదర్లు, సంఘ పెద్దలు, యువకులు, గ్రామల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడి దశదినకర్మ లో జిసిసి, మాజీ యూనియన్ ప్రెసిడెంట్, రాము నాయక్

**లక్ష్మీదేవిపల్లి / నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

లక్ష్మీదేవి పల్లి మండలంలోని కారుకొండ రామవరం గ్రామం లో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తన సోదరుడు వాల్యా నాయక్ అకాల మరణం పట్ల వారి కుటుంబానికి తీరని లోటు అంటూ జిసిసి ఎక్స్ యూనియన్ ప్రెసిడెంట్ బాదావత్ రాము నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్యే సోదరుడి దశదిన కర్మల్లో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సెక్యూరిటీ గార్డ్స్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



**ఇల్లందు / నవంబర్ 30 (ప్రజాజ్యోతి ):**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ శనివారం 24 ఏరియాలోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన ఇల్లందు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పది ఓవర్లలో 59 పరుగులు చేయగా, లక్ష్యసాధనలో కెఓసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ 10 ఓవర్లలో 38 పరుగులు చేయడం జరిగింది. అనంతరం ఏఐటియుసి నాయకుడు సారయ్య ఇల్లందు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ కు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహ సంబంధాలు మెరుగు పడతాయని పేర్కొన్నారు. క్రీడలలో గెలిచినవారు గర్వపడవద్దని, ఓడిన వారు నిరుత్సాహ పడకుండా ఓటమికి గల కారణాలను మరల పునరావృతం కాకుండా చూసుకోవాలని కోరారు. క్రికెట్ మ్యాచ్ కు జూనియర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ బట్వారి చంద్రమౌళి బహుమతులను స్పాన్సర్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

## జిఎంకు ఘన సన్మానం



**ఇల్లందు / నవంబర్ 30 (ప్రజాజ్యోతి ):**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ గా జాన్ ఆనంద్ శనివారం పదవి విరమణ లో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జెకె 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు వచ్చేందుకు జిఎం జాన్ ఆనంద్ ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడు అంతోటి నాగేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడిఓ



**టేకులపల్లి / నవంబర్ 30 (ప్రజాజ్యోతి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు టేకులపల్లి మండలంలోని జ్యోతిబాపూలే హాస్టల్ ను శనివారం ఎంపీడీవో గడదాసు రవీందర్ రావు తనిఖీ చేశారు. పరిసరాలు, సౌకర్యాలు, పారిశుద్ధం టాయిలెట్స్, భోజనం, కిచెన్, ప్రొవిజన్ స్టాక్, త్రాగునీరు, రూమ్స్ లలో లైట్, ఫ్యాన్ లాంటి ఇతర సౌకర్యాలను పరిశీలించారు. పిల్లలతో మాట్లాడడం జరిగింది. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ పిల్లలకు మెరుగైన భోజనం అందించాలని సూచించారు. అలాగే పాలు గుడ్లు, ఆకుకూరలు, కూరగాయలు స్వచ్ఛమైన నీటిలో ఉప్పు తో శుభ్రం చేసిన వాటిని ఉపయోగించాలి అని వారు తెలిపారు. పిల్లల విషయంలో అజాగ్రత్త గా ఉండవద్దు అని, పాఠశాల సిబ్బందికి సూచించారు. పిల్లలపై అజాగ్రత్త ఉంటే సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటానని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గణేష్ గాంధీ, ఎపిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి - కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్ / నవంబర్ 30 (ప్రజాజ్యోతి ):**




ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, పీఎం కూసుమ్ పథకం, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల ఆధ్వర్యంలో కలెక్టర్ విద్యా చందన తో కలసి ఆర్డీవోలు, తహసీల్దారులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధరణి మాడ్యుల్స్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియర్ చేయాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్ని మండల తహసీల్దార్లను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించుకొని, పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. అదే విధంగా పెండింగ్ దరఖాస్తులు ఏ ఏ కారణాలతో పరిష్కరింపబడలేదో లిఖిత పూర్వక సమాచారాన్ని పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట అదనపు కంప్యూటర్లు, అదనపు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకొని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసుకొని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపిక యాప్ ద్వారా పరిశీలన చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించాల్సిందిగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ కు సూచించారు. పీఎం కుసుమ్ (ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్) పథకం కింద మహిళా సమాఖ్య ద్వారా ఒక మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు జిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్ లకు ఐదు కిలోమీటర్ల పరిధిలో అనువైన ప్రభుత్వ స్థలాలన్ని విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అదే విధగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణలకు అవసర మైన స్థలం గుర్తింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలను ఆదేశించారు.

# జియంను సన్మానించిన అధికారులు, ఉద్యోగులు

**ఇల్లందు / నవంబర్ 30 (ప్రజాజ్యోతి ):**



ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ గా పదవి విరమణ చేసిన జాన్ ఆనంద్, సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ లను శనివారం ఏరియా అధికారులు, ఉద్యోగులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ 17 నెలలు ఏరియా జిఎంగా పని చేయడం జరిగిందని, బొగ్గుకు పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియాకు జిఎంగా సేవా చేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఈ 17 నెలల కాలంలో ఇల్లందు ఏరియాకు సింగరేణి యాజమాన్యం కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యాన్ని సాధించడమే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. 24 ఏరియా, జెకె సింగరేణి స్కూల్ గ్రౌండ్ లలో నూతన వాకింగ్ ట్రాక్స్, సెంట్రల్ లైటింగ్, బాస్కెట్ బాల్ కోర్టు, ఓపెన్ జిమ్, కార్మికుల వాడలకు త్రాగునీటి కొరకు 1.5 కిలోమీటర్ల వాటర్ పైప్ లైన్, నూతన ఉపరితల గని అనుమతుల కొరకు అధికారులు, ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మొదటి దశ అనుమతులు సాధించడం, జెకె ఉపరితల గనిలో పంపుడు స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు తన వంతు కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. అంతే కాక ఉద్యోగుల సంక్షేమమే కాకుండా కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ హెచ్డిఎఫ్సి ద్వారా పొందే ప్రమాద బీమా ప్రతి ఒక్క కాంట్రాక్టు ఉద్యోగికి అందేలా వారికి నూతన బ్యాంకు ఖాతాలను తెరిచి వారికీ లబ్ది చేకురేలా చొరవ చూపినట్లు తెలిపారు. దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బొగ్గు ఉత్పత్తి కంపెనీలలో ప్రమాదరహిత గనులకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతి ఏడాది అందజేస్తున్న 5 స్టార్ అత్యుత్తమ గనుల అవార్డుకు ఈసారి సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జవహర్ ఖని 5 ఓపెన్ కాస్ట్ గనికి రావడానికి వారు ఎంతో కృషి చేసి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం చాల సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఇల్లందు ఏరియా చుట్టూ పక్కల ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు, అదే విధంగా ఉద్యోగుల కుటుంబాల మహిళలకు స్వయం ఉపాధి పొందేలా కార్యక్రమాలు చేపట్టాలని ఉద్దేశంతో టైలరింగ్, మగ్గం, బ్యూటిషన్ కోర్సుల నందు శిక్షణ ద్వారా సుమారు 175 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, సింగరేణిలోనే మొదటి కమ్యూనిటీ హాల్ మన 24 ఏరియాలో ఉందని పేర్కొన్నారు. దానిని ఏసీ హాలుగా ఆధునికరించడం, అదేవిధంగా ఏరియాలో ఉన్న సిఇఆర్ క్లబ్, వైసిఓఎ క్లబ్ లను సైతం ఆధునికరించడం, వివిధ విభాగాల ఉద్యోగుల అభ్యర్ధన మేరకు ఏరియా హాస్పిటల్ లో క్యాంటీన్ ను పునర్ ప్రారంభించడం ఇలా చాల కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం ఏరియా అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, కాంట్రాక్టర్లు, కాంట్రాక్టు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం (ఐఇ) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, డీజీఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, ఏరియా సేఫ్టీ అధికారి రామస్వామి, డిజియం (సివిల్) రవి కుమార్, డిజియం (సర్వే) బాలాజీ నాయుడు, పర్యావరణ అధికారి ధనుంజయ రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, అధికారి దిలీప్ కుమార్, మహేష్, నాగేశ్వర రావు గుర్తింపు సంఘ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సారయ్య, ఉపాధ్యక్షుడు రాజారాం, ప్రాతినిధ్య సంఘ జనరల్ సెక్రటరీ త్యాగరాజు, ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# వాసవి క్లబ్ సేవలు అమోఘం

**వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్. వి. కుమార్**

**మణుగూరు / నవంబర్ 30 (ప్రజాజ్యోతి ):**



రీజినల్ పరిధిలో అందిస్తున్న వాసవి క్లబ్ సేవలు అమోఘమని వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.వి. కుమార్ అన్నారు. శనివారం వేణు ఫంక్షన్ హాల్ లో కడవెండి విశ్వనాథ గుప్తా, పద్మజా అవార్డ్ ల ప్రాంతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయనతో పాటు డాక్టర్ అన్నం శ్రీనివాస రావు, పర్యావరణ మిత్ర, సామాజిక వేత్త కడవెండి వేణుగోపాల్, సదస్సు పరిశీలకులు పెండ్యాల రోజా లక్ష్మి , దోసపాటి నాగేశ్వర రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వాసవి క్లబ్ అందిస్తున్న సేవలను వివరించారు. సేవాభావంతో అనేక సేవా కార్యక్రమలలో పాల్గొంటూ పేద ప్రజలకు సహాయం అందిస్తూ ముందుంటున్న వాసవి క్లబ్ ప్రతినిధులను ప్రశంసిస్తూ అభినందించారు. అంతేకాకుండా వారికి సలహాలు, సూచనలు ఇస్తూ క్లబ్బులను ముందంజలో ఉండేలా చేస్తున్న వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ కడవెండి విశ్వనాథ గుప్తను అభినందించారు. ఈ సందర్భంగా మణుగూరు, సారపాక, సారపాక గ్రేటర్ వాసవి క్లబ్, వాసవి వనిత వైభవం ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను గుర్తిస్తూ జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. అదేవిధంగా ఆర్.సి.విశ్వనాథ గుప్తా దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ దారా నరసింహరావు, ఐపిసిలు దారా మల్లికార్జున రావు, చారుగుండ్ల శ్రీనివాస్, కొప్పరపు వీరబాబు, బండారు నరసింహారావు, వనమా రామకృష్ణ, జోన్ చైర్మన్ చిట్టూరి శేషు కుమార్, చిత్తలూరి రమేష్ బాబు, రేపాక రాజ మనోహర్, వాసవి క్లబ్, వనితా వైభవం ప్రతినిధులు కేసా రాజేంద్ర ప్రసాద్, బొగ్గవరపు అంజలి, పచ్చిపులుసు మనోజ్ కుమార్, నాగసాయి శ్రీనివాస మూర్తి, బండారు క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

### గ్రామసభలో సీపీఎం డిమాండ్

**భద్రాచలం, నవంబర్ 30 (ప్రజాజ్యోతి ):**

పట్టణంలోని సుభాష్ నగర్ వెనుక గోదావరి కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని గ్రామసభలో సీపీఎం డిమాండ్ చేసింది.శనివారం భద్రాచలం ఆర్డీవో దామోదరరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల అంశం ఎజెండాగా పెట్టడంతో




ఈ మేరకు నాయకులు అధికారులను డిమాండ్ చేశారు. గ్రామసభలో సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు అర కొర పరిహారం ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం మానుకోవాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోదావరి ముంపు నుంచి భద్రాచలం రక్షణకు కరకట్ట పొడగించాలని,నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలన్నారు. ప్రస్తుత కరకట్ట 700 మీటర్ల పొడవు మాత్రమే ఉందని, దీనికి రూ.38కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. దీంతో పాటు రామాలయం నుంచి సుభాష్ నగర్ కాలనీవరకు, బ్రిడ్జి సెంటర్ నుంచి ఎటపాక చివరి వరకు కరకట్టను అభివృద్ధి చేయాలని, ఎత్తు పెంచి పొడగించాలని, దీనికి అవసరమైన నిధులు ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి పనులు చేపట్టాలన్నారు. ఈ గ్రామ సభలో పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకటరామారావు, పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, భూపేంద్ర, రాధ పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు సువర్ణ తులసి అర్చన

**భద్రాచలం టౌన్/నవంబర్ 30( ప్రజాజ్యోతి ):**

సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో శనివారం స్వామివారికి సువర్ణ తులసి అర్చన నిర్వహించారు. తొలుత అర్చకులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, నిత్య బలిహరణం, అభిషేకం తదితర నిత్య పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం బేడా మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. నిత్య కళ్యాణం లో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్తీక మాసం సందర్భంగా చిత్రకూట మండపంలో ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు పాల్గొన్నారు. సీతారామచంద్రస్వామి దేవస్థానం యొక్క ఉపాలయమైన అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం బ్రహ్మశ్రీ సన్యాసి శర్మ చే కార్తీక పురాణ ప్రవచనం, లలితా సహస్ర నామ పారాయణం, భక్తి సంగీతం అనంతరం కూచిపూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేశారు. శనివారం శ్రీ సీత రామచంద్ర స్వామివారిని అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ. వి వి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా



ఆలయ సూపరెండెంట్ సాయిబాబు ఆలయ మర్యాదలతో శ్రీ నివాసరావుకి స్వాగతం పలికి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి ఆలయంలో అర్చకులచే వేద ఆశీర్వాదం, తీర్థప్రసాదాలు శేషవస్త్రాలు అందించారు.

# ఎండిఎం నిర్వాహకులు పరిశుభ్రతను పాటించాలి - ఎంఈఓ రమ

**భద్రాచలం టౌన్/నవంబర్ 30(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం మండలంలో మధ్యాహ్నం భోజనం వంటను నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీ వారితో భద్రాచలంలోని జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి రమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంట ఏజెన్సీ వారు వంట చేసే ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యత కలిగిన ఐ ఎస్ ఐ మార్కు కలిగిన ఆహార పదార్థాలనే ఉపయోగించాలని, పూర్తిగా ఉడికించిన ఆహారాన్ని విద్యార్థులకు సరఫరా చేయాలని, శుభ్రమైన మంచి నీటిని వంటకు ఉపయోగించాలని ఏజెన్సీ వారికి తెలియజేశారు. వంట చేసే బియ్యాన్ని ముందుగానే శుభ్రపరచుకొని మంచి నీటితో రెండు, మూడుసార్లు కడిగి వండాలని సూచించారు. వంట చేసే వ్యక్తులు అప్రాన్, తలకు టోపీ, గ్లౌజెస్ కూడా వాడాలని సూచించారు. వారానికి మూడు రోజులు సరఫరా చేసే కోడిగుడ్లు కూడా నాణ్యత వున్నవే ఉపయోగించాలని సూచించారు. కూరగాయలు కూడా ఏ రోజుకు ఆ రోజు పరిశుభ్రమైనవాడాలని సూచించారు. మధ్యాహ్న



భోజన పథకాన్ని ఇప్పటివరకు చక్కగా నిర్వహిస్తున్న ఏజెన్సీ వారు మరిన్ని జాగ్రత్తలు తీసుకొని పోషకాలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందజేయడం కోసం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వనరుల కేంద్రం సిబ్బంది, మండలంలోని ఎండిఎం ఏజెన్సీ వారు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ని అభినందించిన కాంగ్రెస్ శ్రేణులు

**భద్రాచలం టౌన్/నవంబర్ 30(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దుమ్ముగూడెం మాజీ జెడ్పిటిసి తెల్లం సీతమ్మను భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు చైర్మన్ కార్యాలయంలో చైర్మన్ కి పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువా కప్పి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా భీమవరపు వెంకటరెడ్డి, అరికెల తిరుపతిరావు లు మాట్లాడుతూ భద్రాచల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. భద్రాచలం శాసనసభ్యులుగా తెల్లం వెంకటరావు గెలిచిన టువంటి నియోజకవర్గం అభివృద్ధి బాటల పయనిస్తుందని ఎమ్మెల్యే సహకారంతో వ్యవసాయ మార్కెట్ కమిటీని కూడా అభివృద్ధి చేయాలని కోరారు. ఇటీవలే వ్యవసాయ శాఖ మంత్రి ని కలిసి సమీకృత వ్యవసాయ మార్కెట్ గా అభివృద్ధి చేయా



లని స్థానిక శాసనసభ్యులు వెంకట్రావు వినతి పత్రాన్ని అందించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్రా రాము తదితరులు పాల్గొన్నారు .

# సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా - భద్రు నాయక్

**పాల్వంచ/నవంబర్ 30(ప్రజా జ్యోతి ):**



గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తానని భద్రు నాయక్ అన్నారు. శనివారం హైదరాబాద్ లో భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షులుగా గూగులోత్ భద్రు నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు సభావాత్ శ్రీను నాయక్ నియామక పత్రాన్ని అందించారు. జిల్లాలో పూర్తిస్థాయి మండల కమిటీ నిర్మించాలని ఆదేశించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా అధ్యక్షులు సభావాత్ శ్రీను నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేవిధంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి నాయకుడు ఆంగోత్ నగేష్, సేవాలాల్ సేన ఇంచార్జ్ గోపి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ లో జరిగిన సిఎం రేవంత్ రెడ్డి రైతు పండగ సభలో పాల్గొన్న - కొత్వాల



**పాల్వంచ /నవంబర్ 30(ప్రజా జ్యోతి )**

మహబూబ్ నగర్ లో శనివారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పండగ సభలో, పలు కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సభలో రైతుల సంక్షేమానికి పలు పథకాలు ప్రారంభించారు. సుమారు 3 లక్షల మంది రైతులకు 4వ విడత రుణ మాఫీ ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 54,280కోట్లు ఖర్చు చేసిన రైతు ప్రభుత్వం అని అన్నారు. మంత్రి తుమ్మలను కలిసిన కొత్వాల తో పాటు పలువురు డిసిఎంఎస్, డిసిఎంఎస్ చైర్మన్లు, దొండపాటి వెంకటేశ్వరరావు రైతు పండగ సందర్భంగా మహబూబ్ నగర్ లో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యవసాయ ఎగ్జిబిషన్ లో పలు శాఖల స్టాల్స్ ను సందర్శించిన కొత్వాల రైతు పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు శాఖలు చేపడుతున్న అభివృద్ధి పనులకు సంభదించిన పలు స్టాల్స్ ను కొత్వాల సందర్శించారు. ఈ సందర్భంగా రైతు పండగ సభకు వచ్చిన పలువురు కాంగ్రెస్ నాయకులు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, సిఎం వ్యక్తిగత సలహాదారుడు వేం. నరేందర్ రెడ్డి, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, రైతు కార్పొరేషన్ చైర్మన్ కోందండ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోచారం శ్రీనివాసరెడ్డి, తదితరులను కొత్వాల మర్యాదపూర్వకంగా కలిశారు.

# సబ్ జైల్ ను సందర్శించిన జడ్జి

**భద్రాచలం/ నవంబర్ 30 (ప్రజాజ్యోతి ):**




భద్రాచలంలోని సబ్ జైలును ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ శనివారం సందర్శించారు. ఖైదీలు భోజనం చేస్తున్న ప్రాంతానికి వెళ్లి ఖైదీలకు అందుతున్న వసతులపై అడిగి తెలుసుకున్నారు. సబ్ జైల్లో ఖైదీలకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారా... అని జైలర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలనుద్దేశించి మాట్లాడారు. రోజుల తరబడి జైల్లో ఉన్నవారికి ఫ్రీ లీగల్ ఎయిడ్ సహాయం అందిస్తామని, జైలు నుంచి బయటకు వచ్చాక మీలో పరివర్తన రావాలని సూచించారు. జడ్జి వెంట సబ్ జైల్ సూపరింటెండెంట్ ఉపేందర్, ప్యానల్ లాయర్లు శారద, సంధ్య, మాధవి ఉన్నారు.

## మాలోత్ రాందాస్ నాయక్ సోదరుని మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల



**పాల్వంచ /నవంబర్30(ప్రజా జ్యోతి ):**

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడు వాల్యా నాయక్ ఇటీవల మరణించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఎదురుగడ్డలో ఎంఎల్ఏ స్వగృహంలో డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్రమార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఆయనను కలిసి, రాందాస్ సోదరుని మృతి పట్ల సంతాపం తెలిపారు. వాల్యా నాయక్ కుమారుడు, జిల్లా సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షులు మాలోత్ బలరాం ను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ పాఠశాలలో రెడ్ డే సెలబ్రేషన్స్



**బూర్గంపహాడ్ / నవంబర్ 30 (ప్రజా జ్యోతి ):**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ కిండర్ గార్డెన్ స్కూల్ ప్రాంగణంలో రెడ్ డే వేడుకలను విద్యార్థులు, టీచర్లు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ రిబ్బన్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు రెడ్ డ్రస్సులు ధరించి చూడముచ్చటగా కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత డాక్టర్ బిఎన్ఆర్ మాట్లాడుతూ చిన్నపిల్లలు ఎరుపు రంగు కు త్వరగా ఆకర్షితులవుతారని, ఎరుపు రంగు యొక్క ప్రత్యేకతను గురించి తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలియజేశారు. ఎరుపు రంగు అనేది పిల్లల్లో ఉత్సాహాన్ని శక్తిని సూచించి అందరి దృష్టిని త్వరగా మరలచే శక్తి ఎరుపు రంగుకు ఉంటుందనీ అన్నారు. విద్యార్థులు ఎరుపు రంగులో రెడ్ బెలూన్లను, పండ్లు జామ్ లను , టెడ్డీ బియర్, రెడ్ ఫ్లవర్స్ మొదలైన అనేక ఆట వస్తువులతో అలరించారు. రైమ్స్, డాన్సులతో ఎంతో ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేసి రెడ్ డే ని ఘనం గా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్.బిఎన్ఆర్ స్వర్ణ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు పండగ వారోత్సవాలు



**చంద్రుగొండ, నవంబర్ 30( ప్రజా జ్యోతి ):**

గానుగపాడు సొసైటీ లో ఘనంగా రైతు పండుగ వారోత్సవాలు నిర్వహించారు. నవంబర్ 28 29 30 వారోత్సవాల భాగంగా చివరి రోజు రైతులతో గానుగుపాడు సొసైటీ చైర్మన్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా రైతుల కు అందుతున్న సేవలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ భూపతి ధనలక్ష్మి, సొసైటీ డైరెక్టర్లు సీఈవో లంక నరసింహారావు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**డిసెంబర్ 4న పెద్దపల్లి లో సభ**

**రాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎం చేతుల మీదుగా 593 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేతసింగరేణి చైర్మన్, ఎండీ ఎన్. బలరామ్**



**కొత్తగూడెం సింగరేణి /నవంబర్ 30 ( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా పాలన–ప్రజా విజయోత్సవాలను సింగరేణిలో ఘనంగా నిర్వహించాలని, దీనికోసం అన్ని ఏరియాలలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సింగరేణి చైర్మెన్,ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. శనివారం ఆయన ప్రజా విజయోత్సవాల నిర్వహణపై ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 4వ తేదీన పెద్దపల్లిలో నిర్వహించే యువశక్తి సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, ఉప ముఖ్యమంత్రివర్యులు 9000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తున్నారని, వీటిలో సింగరేణి సంస్థలో ఇటీవల కొత్తగా ఉద్యోగాలు పొందిన 593 మందికి కూడా ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నారని తెలిపారు. దీనికోసం తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అనేక కొత్త పథకాలను, కార్యక్రమాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఏడాది కాలంలో 2,165 కొత్త ఉద్యోగాలను కల్పించడం జరిగిందని, చరిత్రలో అత్యధికంగా 33% లాభాల వాటా బోనస్ ను కార్మికులకు పంపిణీ చేయడం జరిగిందని, ఒక్కొక్కరికి రూ.1,90,000 వరకు లాభాల వాటా అందిందని పేర్కొన్నారు. అలాగే తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులకు కూడా 5వేల రూపాయల లాభాల వాటా పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత ఏడాది పాలనలో సింగరేణి సంస్థలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. అలాగే దీపావళి బోనస్ (పి .ఎల్.ఆర్.ఎస్) ఒక్కొక్కరికి రూ.93,750 చెల్లించడం జరిగిందని, ఇది అంతకుముందు ఏడాది కన్నా 50 కోట్లు అధికమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త గనులను పొందడం కోసం ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు బ్లాక్ కోసం స్వయంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆ రాష్ట్రానికి వెళ్లి సంబధిత అనుమతులు సాధించడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థ మాత్రమే చేపట్టే విధంగా ప్రత్యేక చొరవ చూపించడం జరుగుతోందన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇంకా మరెన్నో కొత్త కార్యక్రమాలను కూడా త్వరలో చేపట్టనున్నామని వివరించారు. ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, శాఖల్లో కూడా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ , పర్సనల్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ కో–ఆర్డినేషన్ ఎస్డిఎం .సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శివశక్తుల గిరిజన పూజార్ల సమస్యలు పరిష్కరిస్తాం

**హాజరైన నాలుగు జిల్లాల పూజారులు**

**ముఖ్యఅతిథిగా వేంచేసిన గురూజీ శాంతి ముఖేష్ నాథ్**

**తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా మద్దిశెట్టి**





**చంద్రుగొండ /నవంబర్ 30( ప్రజా జ్యోతి ):**

విశ్వహిందూ మహా సంఘం చలో చంద్రుగొండ లక్ష్య గార్డలో ఏర్పాటుచేసిన కార్యక్రమం విజయవంతమైంది. వరంగల్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుండి సుమారు వెయ్యి మందికి పైగా గిరిజన శివశక్తుల పూజారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ కోఆర్డినేటర్ శాంతి ముఖేష్ నాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన శివశక్తుల పూజారుల సమస్యల పరిష్కారానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. తొలుత ఆయనని పూలు చల్లుతూ ఘనంగా స్వాగతించారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన పూజారులు జాతరలకు మూడు లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయని వాటితోపాటు గిరిజన పూజారులకు జీతభత్యాలు ఇచ్చే విధంగా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. 29 రాష్ట్రాల్లో విశ్వహిందూ మహా సంఘ మహంతు ముఖేష్ నాథ్ ఆధ్వర్యం లో పనిచేస్తున్నట్లుగా తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన మద్దిశెట్టి సామేలు తెలిపారు. త్వరలో మండలాల వారిగా కమిటీలు వేస్తామని తెలియజేశారు. జాతరకు అయ్యే ఖర్చులను ఇవ్వాలని రాష్ట్రపతి కార్యాలయం నుండి ఎండోమెంట్ కార్యాలయానికి ఉత్తర్వులు అందాయని తెలిపారు. అయినా ఆ సమస్య పరిష్కారం కాకపోవటం శోచనీయమన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా వైభవ్ సూర్యను నియమిస్తూ నియామక పత్రాన్ని ముఖేష్ నాథ్ గురూజీ అందజేశారు. ఇదే సందర్భంగా గిరిజన శివశక్తుల పూజారుల సమస్యలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా విశ్వహిందూ మహా సంఘం జాతీయ పీఠాధిపతులు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కు లేఖ లేఖను మద్దిశెట్టి సామేలు రాసి శాంతి ముఖేష్ నాథ్ ద్వారా అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర జాతీయ ఉపాధ్యక్షులు లక్ష్మీ ఠాకూర్, బిజెపి ఉత్తర భారతదేశం ఉపాధ్యక్షులు వీరేందర్ దీర్దాస్ శర్మ, రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షులు నితీష్ చౌదరి , తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు రమేష్ కేతన్ , తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వైభవ్ సూర్య, జాతీయ ప్రధాన కార్యదర్శి కుశాల్ పలి వాలి ,కర్ణాటక మహామంత్రి మహావీర్ కొరవి తోపాటు ముఖ్య నాయకులు రాజులపాటి ఐలయ్య ,పలగాని శ్రీనివాసరావు గౌడ్, ముక్తి మల్లేష్, బానోత్ రవి నాయక్ ,డాక్టర్ ఎంవి రత్నం ,రంగు మాధవాచారి, బ్రహ్మజీ, ఎండి రంజాన్, కొలిపాక నరసింహారావు, ఊకే వెంకన్న ,కుంజా నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## స్పర్శ-కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**–డాక్టర్ లక్ష్మీ సాహితి**

**బూర్గంపహాడ్,నవంబర్ 30 (ప్రజా జ్యోతి ):**

కుష్టివ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మోరంపల్లి బంజర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు లక్ష్మీ సాహితి సూచించారు.శనివారం స్పర్శ–కుష్టు వ్యాధి నిర్మూలన పైన అవగాహన కార్యక్రమం మోరంపల్లి బంజర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ లక్ష్మీ సాహితీ వ్యాధి లక్షణాలను వివరించారు. వ్యాధిని త్వరగా గుర్తించడం వల్ల సకాలంలో వైద్యం అందించి కాపాడగలుగుతామని, అందుకోసం ప్రతి ఒక్కరు సామజిక బాధ్యత కలిగి వ్యాధి నిర్మూలన కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కుటుంబంలో లేదా పొరుగు వారిలో లేదా ఈ సమాజంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా దాని మీద నొప్పి కలిగించినప్పుడు తెలియకపోతే వారిని సమీప ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ ను సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకొని తగిన చికిత్స తీసుకోవాలన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తులను కుష్టు వ్యాధి కారణంగా అంగవైకల్యం ఏర్పడిన వారి పట్ల శ్రద్ధ వహించాలని వారిని సమీపంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి చికిత్స తీసుకునేలా ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. డిసెంబర్ 2 నుండి 15వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారి, సూపర్వైజర్లు,ఏఎన్ఎంలు,ఆశాలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు బాంధవుడు సిఎం రేవంత్ రెడ్డి. ..ఎల్లిన రాఘవరావు

**దమ్మపేట, నవంబర్ 30(ప్రజాజ్యోతి);**



తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలమూరు జిల్లా లో ప్రతి ష్టాత్మకంగా తలపెట్టిన రైతుపండుగ కార్యక్రమం ముగింపు దశలో భాగంగా రైతు సదస్సు ను దమ్మపేట సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు శనివారం మండల పరిధిలోని గండు గులపల్లి గ్రామంలోని రైతువేదిక లో రైతులు ,అధికారులు,పార్టీ నాయకు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా రైతువేదిక ఆవరణలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి ఉన్న పోస్టర్ ను ఆవిష్కరించి రైతు సదస్సు కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ క్రమంలో టెలీ కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క,వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ల ఉపన్యాశాలను వీక్షించిన ఆయన రైతు పండుగ వేదిక పై ముఖ్య మంత్రి ఆవిష్కరించిన పంట రుణ మాఫీ,స్వయం సహాయక సంఘాలకు నిధులు విడుదల పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ దిశలో రాఘవరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతన్నల పార్టీ అని ఈ సంవత్సర కాల పాలనలో మరోసారి నిరూపితమైనదని,గత పది సంవత్సరాల పాలనలో అన్ని రంగా లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైం దని,కాంగ్రెస్ ఈ ఐదు సంవత్సరాల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వ్యవస్థలను అభి వృద్ధి రంగంలో పయనిస్తాయని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఋణ మాఫీ,సన్నరకం ధాన్యానికి బోనస్ తదితర కార్యక్రమా లను విజయవంతంగా పూర్తి చేస్తు రైతుల అభివృద్ధికి అహర్నిశలూ శ్రమి స్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లకు ఈ సందర్భంగా రాఘవ రావు మండల ప్రజల తరపున కృత జ్ఞతలు తెలియజేశారు.ఈ సదస్సులో ఆయిల్ ఫామ్ సంఘం నాయకులు ఆలపాటి ప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం వాణి,నాయకులు యర్ర గొర్ల రాధయ్య,కొయ్యల అచ్యుత రావు,రైతు నాయకులు,ఎర్రా వసంత రావు,దొడ్డా భాస్కరరావు,గూడపాటి వెంకట్రావు,అధికారులు,రైతులు తది తరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బోరు, మోటర్ వితరణ

### పీహెచ్సీ నీటి సౌకర్యం కల్పించిన స్ట్రీట్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ

**టేకులపల్లి,నవంబర్ 30, ప్రజాజ్యోతి:**



గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ హైదరాబాద్ కి చెందిన విద్యార్థులు స్ట్రీట్ కాస్ అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీ,ఖాళీ సమయాలలో పని చేసి సంపాదించిన డబ్బుతో గత 15 సంవత్సరాలనుండి మారు మూల ప్రాంతాలలోని పాఠశాలల్లో నీటి వసతి ఏర్పాటు చేయడం మరుగుదొడ్లు నిర్మించడం పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేయడం స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం ప్రజలలో మూఢనమ్మకాల పట్ల అవగాహన కల్పించడం లాంటి సేవా కార్యక్ర మాలు చేస్తున్నారు.వీరి ప్రతినిధులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ ఆసుప త్రిని గత నెల 30వ తారీఖున సందర్శించినప్పుడు ఇక్కడ త్రాగునీటి సమస్యను గుర్తించిన ప్రతినిధులు పెద్ద మనసుతో ఇక్కడ కొత్త బోరు వేసి దానికి మోటారు ఏర్పాటు చేశారు.అదేవిధంగా తాగు నీటికోసం వాటర్ ప్యూరిఫైయర్, చల్లటి నీరు కొరకు ఫ్రిడ్జ్ ని వితరణ చేశారు. వాటిని శనివారం స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ చేతుల మీదగా ప్రారంభించారు.అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మంచినీటి కొరతను తీర్చిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్ట్రీట్ కాస్ ప్రెసిడెంట్ భవ్యశ్రీ,ఎక్స్ ప్రెసి డెంట్ బల్లెం దేదీప్య,రాజేష్ ,నితీష్, మనోజ్, మోక్షిత్,కల్పన, హన్సిక, సేవా హృదయ్ ఆర్గనైజర్ బల్లెం చిట్టిబాబు,బల్లెం కరుణశ్రీ,ఉండేటి బసవయ్య,ఉండేటి ఇర్మియ, బల్లెం అనిల్ కుమార్ తో పాటు స్థానిక వైద్య సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవ ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్,నాగబండి వెంకటేశ్వర్లు, కౌసల్య సింగ్ ,ఎల్ టి రాజు ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన పైసలు పుస్తకావిష్కరణ



**ఇల్లందు, నవంబర్ 30, ప్రజాజ్యోతి:**

టీబీజీకేఎస్ సెంట్రల్ నాయకుడు, సింగరేణి ఉద్యోగి, రచయిత సుదర్శనం రంగ నాథ్ రచించిన ప్రాణం తీసిన పైసలు పుస్తకాన్ని శనివారం ఆయన పదవి విరమ ణను పురస్కరించుకొని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేం దర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటు సింగరేణి ఉద్యోగిగా, అటు కార్మిక సంఘ నాయకుడిగా పనిచేస్తూ రచయితగా పుస్తకాలు రాయడం ఎంతో గర్వకారణమన్నారు. సుదర్శనం రంగనాథ్ రచించిన కవి తలు, వ్యాసాలు, పుస్తకాలకు ఎన్నో బహుమతులు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. వారి శేష జీవితం సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సుదర్శనం రంగనాథ్ దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుదర్శనం రంగ నాథ్ కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల నేతలు, కార్మికులు పాల్గొన్నారు.

# కార్మికుల ప్రతీకలను ఆవిష్కరించిన జియం




**ఇల్లందు, నవంబర్ 30, ప్రజాజ్యోతి:**

సింగరేణి కార్మికుల ప్రతీకలను ఇల్లందు బై పాస్ లోని కారేపల్లి చౌరస్తాలో శని వారం ఏరియా జియం జాన్ ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థలోని కార్మికుల పని విధివిధానాలను కనభరిచేలా విగ్రహాలను రూపొందించి ఇల్లందు పట్టణంలోని అనువైన ప్రదేశం ఆవిష్కరిం చడం జరిగిందని, ఆయా విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా సింగరేణి సంస్థ సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బొగ్గు పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా ఖ్యాతిని అందరికీ తెలియజేసేలా విగ్రహ లను ఆవిష్కరించినందుకు జియం జాన్ ఆనంద్ ను పట్టణ ప్రజలు, యూనియన్ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఇంత చక్కగా కార్మికుల ప్రతీకలను తయారు చేసిన మాజీ మేషన్ శివయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓయస్డి వి.కృష్ణయ్య, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డీజీఎం సివిల్ రవికుమార్, గుర్తింపు సంఘ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సారయ్య, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చండ్రుగొండలో సిసిఐ కేంద్రం ఏర్పాటు చేయాలి



**చండ్రుగొండ, నవంబర్ 30(ప్రజాజ్యోతి):**

చండ్రుగొండ మండలం అయ్యన్నపాలెం మార్కెట్ యార్డ్ లో సీసీ కేంద్రం ఏర్పాటు చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం మార్కెట్ యార్డు ను అధికారులను కలెక్టర్ జితేష్ వి పాటిల్ పంపించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారాధి సత్య నారాయణ మాట్లాడుతూ గతంలో మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం పత్తి కొనుగోలు చేయాలని జెసికి వినతిపత్రం అందించామని దానికి స్పందించి కలెక్టర్ విచారణ చేపట్టారని ఇది శుభ పరిమాణం అని అన్నారు. వెంటనే ధాన్యం, పత్తి కొనుగోలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖి లపక్ష రైతు సంఘం మార్కెట్ కమిటీ హమాలి వర్కర్స్ చాపల మదుగు వెంక టేశ్వర్లు, ఎస్కే లాల్ అహ్మద్ ,లక్ష్మణ్ ,విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, కిలారి ప్రసాద్, బాలు, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ స్పెషల్ అడ్మిషన్స్ కు ధరఖాస్తులు ఆహ్వానం

**పాల్వంచ, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వ ర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ స్పెషల్ అడ్మిషన్స్ కు ధరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏఐ కోఆర్డినేటర్ జి.భాస్కర రావు శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. చదువుపై ఆసక్తి ఉండి మధ్యలో మానేసినవారు, వ్యాపారస్తులు, ప్రమో షన్స్ పొందేవారు, గృహిణిలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు డిసెంబర్ 2వ తేదీ నుండి 11వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9866 806532 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

# హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం :సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



**చండ్రుగొండ, నవంబర్ 30(ప్రజాజ్యోతి):**

హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి అన్నవరపు కనకయ్య విమర్శించారు. శనివారం స్థానిక భాస్కర ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముందుగా మహాసభ ప్రారంభం సూచికంగా ప్రధాన కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించి భారీ ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల చిత్రపటా లకు నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో అన్నవరపు కనకయ్య ప్రసంగిస్తూ కెసిఆర్ నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభు త్వాన్ని అధికారంలోకి తీసుకొస్తే కెసిఆర్ కు ఏమాత్రం తీసిపోని విధంగా రేవంత్ పాలన ఉందని విమర్శించారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ఉద్యమిం చాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన మండల కమి టీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా పెద్దిన్ని వేణు కమిటీ సభ్యులుగా ఐలూరి రామిరెడ్డి, నాగులు మీరా, మోహన్ రావు వెంకటాచారి, భద్రం, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ పాల్గొన్నారు.

## సింగరేణి మెయిన్ హాస్పిటల్ ఓపెన్ షెడ్స్ కు వెదురు ఉత్పత్తులు వాడండి: కలెక్టర్ జితేష్ వి పాటిల్



**చంద్రుగొండ, నవంబర్ 30(ప్రజా జ్యోతి ):**

సింగరేణి మెయిన్ హాస్పిటల్ సమీపంలోని ఓపెన్ షెడ్స్ కు వెదురు ఉత్పత్తులు వాడాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఓపెన్ షెడ్స్ ను పరిశీలించి తక్షణమే టిఫిన్ క్యాంటీన్ ఏర్పాటు చేసి కస్టమర్లు కూర్చోవడానికి బెంచీలు ఎల్లాకారంలో ఉన్న సెల్ఫులు తదితర వాటిని వెదురుతో ఏర్పాటు చేయాలని కోరుతూ బెంగాల్పాడు బాంబో క్లస్టర్ కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ, భద్రాద్రి దిశ కమిటీ సభ్యులు బొర్ర సురేష్ మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ అధికారి ,సివిల్ ఇంజనీరింగ్ అధికారులు, బెండలపాడు బ్యాంబో క్లస్టర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తుల పనులను పర్యవేక్షిస్తున్న - ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, నవంబర్30,ప్రజాజ్యోతి :**

మండలంలోని రేగులతండ నుండి దాసుతండ వరకు నిర్మిస్తున్న రోడ్డు మరమత్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య సిబ్బందికి రక్షణ సూత్రాలను, మరమ్మత్తుల పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,మండల అధ్యక్షులు దేవ నాయక్ ,నాయకులు ఈది గణేష్,పోషలు,సర్దార్,రెడ్యానాయక్,సుదీప్,చందర్సింగ్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాల విద్యార్థులకు స్వెట్టర్లు, పాదరక్షలు, డిక్షనరీలు పంపిణీ



**బూర్గంపహాడ్,నవంబర్ 30 (ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లో ఎస్ఎస్ఈసీ గర్ల్స్,ఎస్సీ బాయ్స్ వసతి గృహాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు తహశీల్దార్ ముజాహిద్ శనివారం చలి నుంచి రక్షించే స్వెట్టర్లు, పాదరక్షలు,డిక్షనరీలను ఎంపీడీవో జమలారెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చలిని తట్టుకునేందుకు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి విద్యా ర్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో యదుసింహరాజు, చార్డెన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎఐటియుసిపై తప్పడు విమర్శలు చేయడం సరికాదు

**ఇల్లందు, నవంబర్ 30, ప్రజాజ్యోతి:**



ఎఐటియుసిపై హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్ చేస్తున్న తప్పుడు విమర్శలు సరి కాదని ఎఐటియుసి డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పదిసంవత్సరాలుగా కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న వాటిని పరిష్కరించడం కోసం గుర్తింపు సంఘంగా ఇటీవల డైరెక్టర్ల స్థాయిలో నిర్మణాత్మక సమావేశం నిర్వహించారని, ఎఐటియుసిగా కార్మికుల సమస్యలు ఏకాభిప్రాయం కుదిరిందన్నారు. ప్రధాన అంశాలపై శాశ్వత ఒప్పందం జరిగిందని, వీటిని జీర్ణించుకోలేక రియాజ్ అహ్మద్ తప్పుడు వాఖ్యలు చేస్తున్నాడని విమర్శించారు. పది సంవత్సరాల నుంచి ఒక్క సమావేశం జరగని రోజుల్లో నోరుమూసుకొని కూర్చొని నేడు నీతులు వల్లిస్తున్నాడని విమర్శించారు. సొంత కార్యకర్తలను కాపాడుకోలేని వాడు ఎఐటియుసి ఒప్పందాలపై తప్పుడు విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. 80 మంది జేఎంటిలు ఉద్యోగాలు కోల్పోయి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలను గ్రహించిన ఎఐటియుసి నేడు తిరిగి వారికి ఉద్యోగాలు ఇప్పించి వారి కుటుంబాలలో వెలుగులు నింపిందన్నారు. ఇంకా కొన్ని అంశాలపై డిసెంబర్ నెలలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తో జరిగే సమావేశంలో అగ్రిమెంట్ లను చేయడం జరుగుతుందని తెలిపారు.

## బాలమల్లేష్ మృతి అత్యంత బాధాకరం- కల్లూరి,రావులపల్లి

**భద్రాచలం ,నవంబర్ 30, (ప్రజాజ్యోతి ):**



సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లేష్ మరణం అత్యంత బాధాకరమని సిపిఐ రాష్ట్ర, జిల్లా సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు,రావులపల్లి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి అనేక సమస్యలకు పరిష్కారం చూపారన్నారు. యువజన సంఘం, కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నిబద్ధతతో పనిచేశారని చెప్పారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉన్న ఆయన అనేక మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేసి సఫలీకృతులయ్యారని చెప్పారు. సౌమ్యునిగా, కార్యదీక్షకునిగా, పట్టుదల గలవానిలా పేరున్న యువకుడు బాలమల్లేష్ మృతి తీవ్ర మనస్థాపానికి గురిచేసిందన్నారు. ఆయన లేని లేటు ప్రజా ఉద్యమాలతో పాటు ఆయన కుటుంబానికి తీరనిదని మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు వారు చెప్పారు. సంతాపం తెలిపిన వారిలో ఎస్విఎస్ నాయుడు, మీసాల భాస్కరరావు, ఏపూరి వెంకటేశ్వరరావు, కరెడ్ల సురేష్ నాయుడు, మారెడ్డి శివాజీ, పందా సత్యానంద్, మహేష్, శ్రీనివాస్, మహేష్ తదితరులున్నారు.


## ముత్యాలమ్మ జాతర కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**భద్రాచలం ,నవంబర్ 30, (ప్రజాజ్యోతి ):**

తరతరాల నుండి వెలిసిన దుమ్ముగూడెం గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు 23వ జాతర పండగ మహోత్సవమునకు దుమ్ముగూడెం గ్రామస్తులందరూ శనివారం గ్రామ సభ ఏర్పాటు చేసుకొని జాతర ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ గ్రామ సభలో గ్రామస్తులు ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆదాయాన్ని ఖర్చులను పరిశీలించి తదుపరి ఆలయ స్టీరింగ్ కమిటీ, గ్రామస్తులు అందరూ ఆలయ కమిటీ చైర్మన్ గా చుక్క గణేష్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారికి ఇవ్వదలచిన మొక్కులు కానుకలు దేవస్థానం కమిటీకి అందజేసి రసీదు పొందగలరని కోరుకున్నారు. ఈ గ్రామ సభలో ఎలమంచి రవి బాబు,కొత్తూరు సీతారామారావు, ముసలి రాంబాబు,దల్లి వేణు, కర్రి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



## ఉర్సు వేడుకల్లో గందోత్సవం



**ఇల్లందు, నవంబర్ 30, ప్రజాజ్యోతి:**

ఇల్లందులోని సత్యనారాయణపురంలో గల హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా 22వ ఉర్సు వేడుకల్లో మొదటి రోజైన శనివారం సందల్, చాదర్ లలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని నెంబర్ 2 బస్తీలో గల హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ నుంచి సత్యనారాయణ పురంలో గల హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా వరకు ఊరేగింపుగా సందల్, చాదర్ ను తీసుకెళ్లారు. నేడు ఉర్సు ఉత్సవాల ప్రధాన వేడుక జరగనుంది. ఉమ్మడి రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.

## భద్రాద్రి 'షరీఫ్ ' కు జాతీయ స్థాయి అవార్డు




**భద్రాచలం,నవంబర్ 30(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీప్ కు జాతీయ స్థాయి అవార్డు లభించింది. ఏపీ విజయవాడలోని అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఇండియ ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫిక్ కౌన్సిల్, ఇండియన్ ఫోటోగ్రఫీ అకాడమి నిర్వహించిన 132వ ప్రపంచ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఫోటో కాంటెస్ట్ నిర్వహించారు. ఈ కాంటెస్ట్ లో షరీఫ్ బ్యూటీ ఆఫ్ నేచర్ విభాగంలో వద్దాది సూర్యప్రకాషరావు మెమోరియల్ అవార్డు లభించింది.. ఈ అవార్డును శనివారం విజయవాడలో జరిగిన 132వ ప్రపంచ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ డే ఉత్సవాల్లో ఏపీ ఉన్నత విద్యాశాఖ కౌన్సిల్ చైర్మన్ కె. రామ మోహనరావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా షరీఫ్ ను జిల్లా ఫోటోగ్రాఫర్లతో పాటు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.